ప్రజాశక్తి

ఆదివారం 15 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడ దుర్గాపురంలో జిఒ కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేస్తున్న దృశ్యం

వార్తలు లోపలి పేజీల్లో

జిఒ 1పై నిరసనాగ్రహం : భోగి మంటల్లో ప్రతులు దహనం

వార్తలు లోపలి పేజీల్లో

వాడవాడలా ప్రజా సంఘాల క్రీడా సంబరాలు

జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ్లలాడుగు బల ప్రదర్శన

వార్త లోపలి పేజీలో

పందెం కోళ్లు

- ఎల్ఇడి లైట్ల వెలుగుల్లో పోటీలు
- విద్యుత్‌కు అంతరాయం లేకుండా జనరేటర్లు
- గ్రేడ్ల ఆధారంగా పందెపురాయుళ్లకు ఎంట్రీ ఫీజులు
- రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు
- స్థాయిలను బట్టి సకల సౌకర్యాలు

తిరువూరులో కోడి పందేలు వేస్తున్నదృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, కంచికచర్ల, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, వత్సవాయి : 'పందెం కోళ్లు' బరిలోకి దిగాయి. రాజకీయ నేతల అండదండలతో భారీ స్థాయిలో పందేలకు తెరలేచింది. శనివారం ప్రత్యేక ఏర్పాట్లతో కోడి పందేలు నిర్వహించారు. ప్రత్యేక శిబిరాలతోపాటు రాత్రి సమయాల్లోనూ ఎల్ఇడి లైట్ల వెలుగుజిలుగుల్లో పందేలు సాగుతున్నాయి. పెద్దఎత్తున వస్తున్న పందెం రాయుళ్ల మధ్య గొడవలు జరక్కుండా ఉండేందుకు, గొడవలు జరిగితే గుర్తించేందుకు సిసి కెమెరాలు కూడా సిద్ధం చేశారు. కృష్ణా జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేసి పోటీలు నిర్వహిస్తున్నారు. షామియానాలు, కుర్చీలు, రాత్రిపూట పందాల కోసం లైటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు పొలాలకు ఉండే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఉపయోగించుకుంటున్నారు. కరెంటు పోతే వెంటనే జనరేటర్ వేసే సౌకర్యం ఏర్పాట్లు చేశారు. పందెపు కోళ్లకు కత్తులు కట్టేవారికి డిమాండ్ ఎక్కువగా ఉంది. దీనిలో నైపుణ్యం ఉన్న వారు రోజుకు రూ.25వేల నుంచి రూ.35వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సీజన్లో కోడి కత్తుల తయారీ కూడా ప్రత్యేక పరిశ్రమగా మారిపోయింది. ఒక్కో కోడి కత్తి గతంలో రూ.200 ఉండేది. నేడు అది రూ.500లకు పెరిగింది. పందెం రాయుళలకు సకల మర్యాదలు కల్పిస్తున్నారు. విదేశీ మద్యం, విందు భోజనంతోపాటు అల్పాహారం, (మిగతా 6లో)

సంక్రాంతి శుభాకాంక్షలు

వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

సంక్రాంతి శుభాకాంక్షలతో...

డా॥ దుట్టా - యార్లగడ్డ యువసేన

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ - నున్న, విజయవాడ రూరల్

పండుగనాడు విషాదం

రెండు వేర్వేరు ఘనట్లో నలుగురు దుర్మరణం

ప్రజాశక్తి - చల్లపల్లి, మొవ్వ : సంక్రాంతి పండుగ వేళ కృష్ణాజిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రెండు వేర్వేరు ఘటనల్లో నలుగురు మరణించడం విషాదం నింపింది. శుక్రవారం అర్ధరాత్రి మండల కేంద్రమైన చలపల్లి పడమర వీధి బ్రహ్మం గారి గుడి వద్ద కారు అదుపుతప్పి దేవాలయం గోడను ఢీకొని పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. లంకపల్లి, కాసానగర్ వైపు నుంచి హైవే మీదుగా చల్లపల్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో చల్లపల్లికి చెందిన కె.వెంకట సత్యనారాయణ (పండు), గుడి రాజేష్ ఘటనాస్థలంలోనే మరణించారు. ఈ ప్రమాదంలో నవీన్ కుమార్, వంశీ, మరో యువకుడు గాయపడ్డాడు. ట్రక్ ఆటో నడుపుకుని జీవించే గుడి రాజేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు

(మిగతా 6లో)

మకర సంక్రాంతి శుభాకాంక్షలతో

అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు...

అగ్రహారపు సత్యవతి, సిఎంఎం

కె.కవిత సిఒ, పి.శ్యామల సిఒ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)

నందిగామ నగర పంచాయతి, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

- కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 23తో కాలపరిమితి పూర్తి అవుతున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకురావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తూర్పు సిటీ రాణి గారి తోటలో ప్రచార కార్యక్రమం జరిగింది. కెవిపిఎస్ నాయకులు కందుకూరి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కెవిపిఎస్ కార్యదర్శి జి నటరాజు విచ్చేసి మాట్లాడారు. ఎస్సీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో కేటాయించిన నిధులు ఎస్సీ ప్రాంతాల ప్రజల అభివద్ధికి ఖర్చు చేసే విధంగా చట్టం ఉండాలని కోరారు. ఈ చట్టం కోసం 2013లో కెవిపిఎస్ 135 సంఘాలు, సిపిఎం,యితర రాజకీయ పార్టీలు పోరాట ఫలితంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టంకై పోరాడి చట్టం సాధించిందన్నారు . సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి,సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించే విధంగా నిర్ణయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న ఎస్సీ ప్రజలు ఏ రాజకీయ పార్టీ వెనకాల ఉన్నప్పటికీ, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాల పరిమితిని పొడిగించాలని అర్జీల ద్వారా మినప పత్రాలు ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.చట్టం కొనసాగించాలని ఈ నెల 17 నుంచి 20 వరకు గ్రామ సచివా లయాల్లో అర్జీలు ఇవ్వటం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వటం, 23 వ తేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు మినపత్రాల ద్వారాగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టానికి ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి అదిఅమలయ్యే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డివి ప్రసాద్, జల్దీశౌరి, విసిహెమోహన్ రావు, కె ఆదాం,ఎస్ ఈశ్వర రావు, యిజ్జి గురుమూర్తి, తమ్మిన చంద్ర శేఖర్ తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాట్లాడతున్న జి.నటరాజు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని శాసనమండలి సభ్యుల వారి కార్యాలయంలో దళిత చైతన్య వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో నందిగామ పరిసర ప్రాంతాలలో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజాన్ని చైతన్య పరిచే విధంగా - బడుగు, బలహీన వర్గాలలో సామాజిక స్పహ కలిగించేలా వినూత్న కార్యక్రమాలు చేపడున్న దళిత చైతన్య వేదిక సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక గౌరవాధ్యక్షులు పెసర మెల్లి శేఖర్ రావు, అధ్యక్షులు కన్నెగంటి సజ్జన్ రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పిల్లి జయరాజు, ప్రధానోపాధ్యాయులు ముప్పాళ్ళ పెసరమెల్లి జానుబాబు పాల్గొన్నారు. అలాగే నందిగామ, పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం లో 2023 నూతన సంవత్సర కేలండర్ ను నియోజక వర్గ పార్టీ ఐటీ ఇంచార్జీ చలమల హరికష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని 17 -18 వ వార్డులలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు బేరోతుల బాబు సౌజన్యంతో అందజేసిన దుప్పట్లను శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పేదలకు శనివారం పంపిణీ చేశారు. అనంతరం 17వ వార్డులో బేరోతుల బాబు కుమార్తె నూతన గహప్రవేశ వేడుకలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాపట్ల సాంబయ్య, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టా శ్రీను, బండారు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతర

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రామవరప్పాడులో వేంచేసి ఉన్న శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి సంక్రాంతి జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రెండవ రోజు అయిన శనివారం ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంతో పాటు ప్రసాదంపాడు గ్రామంలో అమ్మవారి రథోత్సవము అంగరంగ వైభవంగా జరిపారు. ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్, ధార్మిక పరిషత్ సభ్యులు సంగ నరసింహారావు, సర్పంచ్ వరి శ్రీదేవి,జి. కొండూరు మండల ఎం పి పి. వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ,తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. చైర్మన్ బోయిన భాను ప్రముఖులను దుశ్శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పి.లోకేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

తలశిల రఘురాంకు ప్రసాదం అందజేస్తున్న బోయిన భాను, సర్పంచ్ శ్రీదేవి

శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : స్థానిక కొత్తపేటలోని సత్యభామ రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంను శనివారం పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించి స్వామివారికి పూజలు చేశారు. అలాగే ఉపాలయంగా ఉన్నటువంటి గోదాదేవి అమ్మవారి ఆలయంలో జరిగిన గోదాదేవి కల్యాణోత్సవంలో వెలంపల్లి పాల్గొన్నారు. అలాగే శ్రీస్వామివారిని కష్ణాజిల్లా గ్రంథాలయ చైర్మన్ జమల పూర్ణమ్మ, కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తదితరులు దర్శించుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున స్థానిక భక్తులకు అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు



వంజరపు సూర్యారావు, ఉపాధ్యక్షులు సారేపల్లి రాధాకృష్ణ , సెక్రెటరీ మురపాల దుర్గారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం

లయన్స్ ఫాస్ట్ గవర్నర్ ఎస్వీఎన్ నివత్తరావు జన్మదిన వేడుకలు శనివారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మైలవరం ఫ్యామిలీ లయన్స్ క్లబ్ సభ్యులు, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలంలో సంక్రాంతి సంబరాలను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు. నందిగామ పట్టణ శివారులో వైసీపీ నాయకులు చల్లా బ్రహ్మం తోటలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలను - సాంప్రదాయ పోటీలను అరుణ్ కుమార్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో నందిగామ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఎంసి ఛైర్మన్ మస్తాన్, నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు,వైసిపి పట్టణ అధ్యక్షులు దేవేంద్ర రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ నల్లమల్ల మురళీ, నందిగామ సోసైటి అధ్యక్షులు పాములపాటి రమేష్,రసూల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

డాన్‌బోస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

నందిగామలోని డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు, వంటల పోటీలు, గాలి పటాల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి స్కూల్ యాజమాన్యం తరుపున, బహుమతులు అందచేశారు. స్కూల్ విద్యార్థులు నిర్వహించిన భోగి మంటలు వంటకాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాం డెంట్ సిస్టర్ టెక్ల, హెచ్‌ఎం సిస్టర్ ఫాతిమా మేరీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ లో ముగ్గుల పోటీలు

నందిగామ పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీస్ ఆధ్వర్యంలోసీఐ సతీష్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు ముగ్గుల పోటీలు నిర్వహించి భోగి మంటను వెలిగించి భోగి మంటను వేశారు. అనంతరం ముగ్గుల పోటీలో విజేతలకు ప్రథమ బహుమతి విజయలక్ష్మి, రెండవబహుమతి అంజలి, మూడవ బహుమతి అనసూయలకు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సతీష్ తో పాటు ఎస్ఐ పి సురేష్ , ఎపిపి ఈశ్వర ప్రగడ రంగారావు , పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నందిగామ శివారు అనాసారం గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆడపడుచులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఇందులో భాగంగా పిల్లలు పెద్దలు రెండు భాగాలుగా విడిపోయి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు . ఈ ముగ్గుల పోటీలో గెలుపొందిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-కంచికచర్ల : మండలం లోని అన్ని గ్రామాల్లో తెల్లవారుజామున 4 గంటలకే లేచి బయటకు వచ్చి రోడ్లపై భోగి మంటలు వేశారు. ఇళ్ళల్లో ఉన్న పాత సామాగ్రిని మంటల్లో వేసి చలి కాగితంతో పాటు భోగి పాటలు పాడారు. ఉదయాన్నే చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఇళ్ళ ముందు సంక్రాంతి పండుగ కు ముందురోజు భోగి పండుగ తలపించేలా ముగ్గులు వేశారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర నగరాల యువజన సంఘం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని భోగి సందర్భంగా శనివారం తెల్లవారుజామున వన్‌టౌన్ కొత్తపేట కోమలవిలాస్ సెంటర్ చిట్టినగర్‌లో ఏర్పాటు చేసిన భోగి కార్యక్రమానికి 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటను వెలిగించి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. భోగిమంటను వెలిగించి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ ఈ సంక్రాంతికి చెడుని భోగి మంటల్లో వేసి మంచిని స్వాగతించాలని అలాగే అందరూ ఈ సంక్రాంతి నుంచి సుఖ సంతోషాలతో అందరికీ కలిసి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరాలు యువజన సంఘం ప్రెసిడెంట్ మరుపిళ్ళ దేవి ప్రసాద్, సెక్రటరీ పోతిన రమేష్, ఉమామహేశ్వరరావు, జగ్గుపిల్ల భానుప్రతాప్, జిల్లా ప్రెసిడెంట్ బాయన బెనర్జీ, అర్బన్ ప్రెసిడెంట్ శివనాగేశ్వరరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సాంప్రదాయపద్ధతిలో భోగి పండుగ

ధరా భారంతో పేదల లోగిళ్లలో అంతగా సందడి లేని వైనం

ప్రజాశక్తి-విజయవాడ : తెలుగువారి అతి పెద్ద పండుగ, మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకునే సంక్రాంతి మొదటి రోజు అయిన భోగి పండుగను విజయవాడ నగర ప్రజలు అత్యంత సాంప్రదాయ పద్ధతిలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే తలంటు స్నానాలు, హరిదాసుకీర్తనలు, ఇంటి ముందు గొబ్బెమ్మలు, గాలి పటాల సందళ్లతో నగరం పల్లె వాతావరణాన్ని సంతరించుకుంది. కొత్త బట్టలు ధరించి, పండుగనాడు సాంప్రదాయంగా వండుకునే గుమ్మడికాయ కూర, పులగం, అరిసెలు, చక్రాలు వంటి పిండి వంటలతో చుట్టాలతో ఇంటిల్లిపాది ఆరగించి, తొలి రోజు పండుగను ఎగువ మధ్యతరగతి, మధ్యతరగతి ప్రజలు సంతోషంగా జరుపుకోగా, పెరిగిన ధరలు, తగ్గిన రాబడితో ఆర్థిక ఇబ్బందులతో సగటు పేద, దిగువ మధ్యతరగతి ప్రజల లోగిళ్లలో పండుగ సందడి అంతగా లేదని అటు వ్యాపారులు, ఇటు సగటు పేద ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడలో జరిగిన ఆటల పోటీల్లో బహుమతులు అందిస్తున్న దృశ్యం

నందిగామలో డాన్‌బోస్కోలో భోగిమంటలు

ఉత్సాహంగా ఆటల పోటీలు

ఉయ్యూరులో

గన్నవరంలో

గుడివాడలో

అవనిగడ్డలో

మొవ్వలో

ప్రజాశక్తి-యంత్రాంగం

సంక్రాంతి పండుగ మొదటిరోజైన శనివారంనాడు భోగి పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రజానీకం భోగి మంటలు వేసుకున్నారు. పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఉయ్యూరు : ఏజీ అండ్ స్ జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు జరిగాయి.

ఉయ్యూరు పట్టణంతోపాటు మండల పరిధి గ్రామాల కూడళ్లలో బోగి మంటలువేసి చిన్నాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా బోగి పండుగను జరుపుకున్నారు. గంగిరెద్దులు, కోడిపుంజులు, ఎండ్లబండ్లతో సరదాగా గడిపారు. చిన్నారులకు బోగిపండ్లు పోసి దీవెనలు అందించారు.

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని యువత పెద త్రోవ పట్టకుండా సాంప్రదాయ బద్ధంగా ఆటల పోటీలు నిర్వహించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు కె.శివ నాగేంద్రంకోరారు. పండుగంటే కోడి పందాలు, పేకాట, జూదం లాంటి వ్యసనాలకు లోను కాకుండా ఉండాలన్నారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని ఐదో వార్డులో యువతి యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామ సత్య కిషోర్ ఆటల పోటీలను ప్రారంభించారు. నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కీర్తిశేషులు నిమ్మాది ఏడుకొండలు జ్ఞాపకార్థం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, నాయకులు బి.రాజేష్, బాజీ బాబు తెల్లాకుల, బి.కీర్తి, ప్రేమ్, ప్రశాంతి, నాగమణి,ఎన్.గోపాల్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో సంబరాలు

గన్నవరం : వాకర్స్ అసోసియేషన్ గన్నవరం జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు తదుపరి భోగిమంటలు సంక్రాంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ కే ప్రసాద్, వీసం ప్రసాద్, వీసం నరసింహారావు, ముక్కామల సుబ్బారావు, పువ్వల ఆదినారాయణ, ద్రావణపల్లి నాగేశ్వరరావు, కమిటీ వాకర్ సభ్యులు తదితరులు పాల్గొని ఉన్నారు సంక్రాంతి యొక్క విశిష్టత గురించి సభ్యులందరూ ఉపన్యాసించారు. ఒకర్ల అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు మదుపల్లి బాలకష్ణ, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి సాంబశివరావు పూజలు చేసి భోగి మంటలు వేశారు. పాలు పొంగిం చారు.

వాడవాడలా భోగి వేడుకలు

అవనిగడ్డ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తెల్లవారుజామున అవనిగడ్డలో భోగి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మోదుమూడి వంతెన వద్ద బందలాయి చెరువు వద్ద గ్రామానికి చెందిన యువకులు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి సందడి చేశారు. పెద్దలు చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పలు విద్యాసంస్థల ప్రాంగణాల్లో కూడా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో కూడా వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి సందడి చేశారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గుడివాడ : స్థానిక 16 వార్డులోని ద్రోణాదుల వారి వీధిలో వాహిని స్టూడియో వద్ద ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఐద్వా సీనియర్ నాయకురాలు ఎండి షౌక తున్నీసా ఆధ్వర్యంలో మహిళలకు, చిన్నారులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, వైద్యురాలు శాంతి, బి.విజయలక్ష్మి, డి శారద, వై సుధారాణి, మిస్టర్ అండ్ మిసెస్ విజయ సారథి, భాస్కర్, నాయకురాలు ఎండి హఫీజా, ఎండి షాహినాత్, ముంతాజ్ బేగం, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

కొమరగుండంలో ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కార్యదర్శి రజిని, కోశాధికారి వీరమ్మలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు కల్పన, జానకి, నాగమణిలు సాధించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండి శ్రీను, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

గుడివాడలో జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఐద్వా, ఆవాజ్ నాయకులు

క్రీడలతో మానసిక వికాసం : వెంకట్రామ్

ప్రజాశక్తి-మోపిదేవి

క్రీడలతో శారీరక ధారుడ్యంతోపాటుగా మానసిక వికాసం పొందొచ్చునని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) అన్నారు. మోపిదేవిలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన వెంకట్రామ్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతో ముఖ్యమన్నారు. వ్యాయాయం చేయటం, ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండొచ్చునని వివరించారు. సంక్రాంతి సందర్భంగా యువత పెడత్రోవ పట్టకుండా ఉండటానికి ఈ ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని వివరించారు. ప్రముఖులు రావి బాబూరావు మాట్లాడుతూ తెలుగు సంస్కతికి ప్రతిబింబాలు పండుగలు అన్నారు. జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు పోటీలను పర్యవేక్షించారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపిదేవిలో పోటీలను ప్రారంభిస్తున్న మండలి వెంకట్రామ్

బ్యాంకుఖాతాలో డబ్బులు జమచేసినా ఛార్జీలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

యూనియన్ బ్యాంకు ఇండియాలో ఖాతాదారులు డిపాజిట్ చేసే పైకంపై కొత్తరకం చార్జీలకు శ్రీకారం చుట్టింది. స్థానిక యూబిఐ బ్యాంకు బ్రాంచిలలో ఖాతాదారుల సమాచారం కోసం నోటీసు బోర్డులో ఈ అంశాన్ని అంటించారు. డబ్బులు దాచుకున్నా ఛార్జీలు చెల్లించాలన్న నిర్ణయంపై స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరెంట్ డిపాజిట్, సేవింగ్స్ డిపాజిట్ ఖాతాదారులలో ప్రతినెలా 3 లావాదేవీల అనంతరం ప్రతి రూ.1000 ఒక్క రూపాయి చొప్పున చార్జీ వసూలు ప్రారంభించింది. అయితే నెలకు అత్యధికంగా రూ.50 వేలు చొప్పున 3 లావాదేవీల వరకు ఎలాంటి ఛార్జీలు ఉండవు. అంతే కాదు కరెంట్ డిపాజిట్ ఖాతాదారులకు ఇతర బ్యాంకులు (నాన్ హెూం, నాన్ బేస్) బ్రాంచిలలో రూ.25 వేలు ఆపైన డబ్బులు జమ చేసేందుకు ప్రతి రూ.1000కు రెండు రూపాయలు చార్జీ వసూలు చేస్తుంది. కాగా వ్యయం ఆధారిత రేట్లు (ఎంసిఎల్ఆర్)ను అన్ని కాల వ్యవధులపై 15 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. బుధవారం నుండి కొత్త రేట్లు అమలులోకి వచ్చాయి. నిధుల వ్యయం ఆధారంగా ప్రతినెలా బ్యాంకులు తమ రుణ రేట్లను సవరించుకునెలా రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిబంధనలు ఉన్నాయి.

జూనియర్ బాలుర హాకీ పోటీలకు జిల్లా జట్టు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జూనియర్ బాలుర హాకీ టోర్నమెంటుకు కృష్ణాజిల్లా జట్టును ఎంపిక చేశారు. అంతర్రాష్ట్ర టోర్నమెంట్లో కృష్ణాజిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించే జట్టులోని క్రీడాకారులను ఎంపిక చేశామని కార్యదర్శి శ్రావణం హరికష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హాకీ జట్టు కొరకు కే విక్టర్ – కెప్టెన్, టి రవి తేజ – వైస్ కెప్టెన్, ఎం కనక సురేష్, కే శివ నాగ చంద్ర, ఎండి మస్తాన్, ఎం భాస్కరరావు, కే కపా సాగర్, బాజీఖాన్, జి మనోజ్ కుమార్, బి అక్షయ్ కుమార్, శశి కుమార్, ఏ యోగేష్, ఆర్ భీమేశ్వర్, పి షణ్ముఖ సాయి, ఎస్ చరణ్, ఆర్ తాకేశ్నాథ్, టి నందు, పి వెంకటేష్ లు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన ఈ జట్టు నంద్యాలలో జరిగే అంతర్రాష్ట్ర హాకీ టోర్నమెంట్లో జిల్లా తరుపున పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

దుర్గానంద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-గన్నవరం

మహాకవి దుర్గానంద్ 97వ జన్మదినోత్సవ వేడుకలు గన్నవరంలో ఎస్ విఎస్‌హోమ్‌లో జరిగాయి. మహాకవి దుర్గానంద్ సాహిత్యంపై ఆంధ్ర విశ్వ విద్యాలయానికి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించిన తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి. హెచ్. వి. రమాదేవి సందేశం ఇచ్చారు. అనంతరం సభకు హాజరైన వక్తలంతా కలిసి మహాకవి దుర్గానంద్ సాహిత్య సదన్ సొసైటీ ఏర్పాటుచేయటానికి తీర్మానం చేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిహెచ్ హర్షవర్ధన్ రాజు అధ్యక్షులుగాను, డా. బి.హెచ్.వి. రమాదేవి కార్యదర్శి గాను, మోహన్ లక్ష్మి కోశాధికారిగాను వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా జరిగే సమావేశాలు కార్యక్రమాలను రాష్ట్రమంతటా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, రేవతినంద్ విపిన్ సాయి, భల్లం సాయిరాజు, లోలభట్టు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని దుర్గానంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోహన లక్ష్మి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కనీస వేతనం రూ.20 వేలివ్వాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాల అమలులో కీలకంగా ఉన్న వార్డు వాలంటీర్లకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు షేక్ గైబువల్లి ఒక ప్రకటనలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి అపారమైన పబ్లిసిటీ పొందుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వారికి ఉద్యోగ భద్రత కల్పించటంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఇంటి అద్దె, కరెంటు బిల్లులు, గ్యాస్, పాల బిల్లులు కుటుంబ పోషణ రూ.5000తో ప్రస్తుత ధరలతో సాధ్యమవుతుందా అనేది సిఎం ఒక్కసారైనా ఆలోచించాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సేవకులుగా అందుబాటులో వుంటున్న వాంటరీర్లకు రూ.5000 ఎలా సరిపోతుందని ఆలోచించాలని కోరారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు

వన్‌టౌన్‌లో...

నందిగామలో బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జగ్గయ్యపేటలో పోటీలు ప్రారంభిస్తున్న సిఐ, ఎస్ఐ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సంక్రాంతి పండుగ సందర్భంగా 44వ డివిజన్ విద్యాధరపురం మర్రిచెట్టు సెంటర్ వద్ద అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా), సిఐటియు, డివైఎఫ్ఐ, పిఎన్ఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది బాలబాలికలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, సైక్లింగ్, రన్నింగ్, స్కిప్పింగ్, చెస్, మ్యూజికల్ ఛైర్స్, ఒప్పులకుప్ప, లెమన్ అండ్ స్పూన్ తదితర 12 రకాల ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు, ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి మాట్లాడుతూ ఈనాడు పాఠశాలల్లో ఆట పాటలు కరువయ్యాయని, పిల్లల్లో సృజనాత్మకంగా మానసిక వికాశంతో పెరిగే అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. యాంత్రీకరణగా తయారైన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా తాము పిల్లలలకు ఆటలు పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు శేషుమణి ఈ సందర్భంగా తెలిపారు. బోగి పండుగ సందర్భంగా ప్రజా వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒ నెం1 బిల్లులను భోగిమంటల్లో వేసి నిరసన వ్యక్తం చేసినట్లు శేషుమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ విజయలక్ష్మి, సుకుంద, పి. మంగ, ధనలక్ష్మి, రమణమ్మ, విక్రం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత 39 సంవత్సరాలుగా గ్రామస్థాయి ఆటలు పోటీలు నిర్వహించడం అభినందనదాయకమని జగ్గయ్యపేట సిఐ ఎ నాగ మురళి, చిల్లకల్లు ఎస్సై సిహెచ్ చినబాబు అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, ప్రజానాట్యమండలి సంయుక్తా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో నిర్వహిస్తున్న ఆటలు పోటీల్లో భాగంగా శనివారం కబడ్డీ పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. నేటి యువత కోడిపందాలు జూదం వంటి వాటి వైపు వెళ్లకుండా గ్రామ స్థాయిలో ఇటువంటి ఆటలు పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అని ఈ ఆటలు గ్రామంలో యువత కలిసికట్టుగా ఉండేందుకు దోహదపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగమణి, షేక్ గౌస్ మియా, షేక్ మేరా సాహెబ్, కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కష్ణ, ఎస్ రామనాథం, కె శ్రీనివాసరావు, బాలు, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా, సిఐటియు,డివ్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-నందిగామ : మహిళా సంఘం(ఐద్వా) సిఐటియు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నందిగామ డివిఆర్ కాలనీ 18 వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి పోగుల సునీత , రెండో బహుమతి ప్రసన్న, మూడో బహుమతి గెలుపొందారు. విజేతలకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు. ప్రజాసంఘాల నాయకులు సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్ పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వరావు, ఎం శ్రీనివాసరావు, ఎవి నారాయణ, మహిళా సంఘం నాయకురాలు సయ్యద్ బాజీద్ బీ, 18 వ వార్డు ప్రజాసంఘాల నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, ఉప్పు శీను, ఉప్పు హనుమంతరావు, షేక్ హస్సన్, ధన తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. శనివారం భోగి సందర్భంగా ఉదయం ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మంత్రోచ్చారణాల నడుమ సాంప్రదాయబద్ధముగా గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, మేళములతో వైభవంగా భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు సిబ్బంది మరియు భక్తులతో కలిసి భోగి మంటలు వెలిగించి, ప్రదక్షిణలు చేశారు. సంక్రాంత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపి, శ్రీ అమ్మవారి స్వామివారి కపాకటాక్షములు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు ఆలయ ఇఒ భ్రమరాంబ తెలిపారు. ఏడవ అంతస్తు పెద్ద రాజగోపురం వద్ద బొమ్మల కొలువు వద్ద ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి బొమ్మ కొలువు ప్రారంభించారు. సంక్రాంతి సందర్భంగా బొమ్మల కొలువు మరియు ఇతర ఏర్పాట్లను ఇఒ భ్రమరాంబ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వార్లు పి. సుధారాణి, పి. చంద్రశేఖర్, ఎన్. రమేష్, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పెద్దరాజగోపురం ఎదురుగా ఉన్న ప్రదేశం నందు చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోశారు.

సంక్రాంతి సంబరాల్లో వెలంపల్లి కుటుంబం

సంక్రాంతి సందర్భంగా మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు బ్రాహ్మణ వీధిలోని తన నివాసం వద్ద శనివారం కుటుంబ సమేతంగా భోగి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. కాగా గంగి రెద్దుల నత్యాలతో హరిదాసుల పాటలతో వెలంపల్లి నివాసం వుంటున్న బ్రాహ్మణ వీధి దద్దరిల్లడంతో ప్రజలంతా ఎంతో ఆసక్తిగా తిలకించారు.

గోదాదేవి కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని మంగోల్లు గ్రామంలో శ్రీ సీతారామ దేవస్థానంలో శనివారం గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ నెల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు మహిళలు పెద్దలు గ్రామస్తులు సహకారంతో పూజా కార్యక్రమాలు చేపట్టారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇఐడి కంపెనీ వద్ద సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడలో స్థానిక హోల్‌సేల్ వ్యాపార మార్కెట్ అయిన గొల్లపూడి షాపింగ్ కాంప్లెక్స్ నందు సంక్రాంతి పండుగ నేపథ్యంలో శనివారం "భోగి" వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఐడి కంపెనీ వద్ద సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియచేసేవిధంగా గంగిరెద్దులతో ఆడించిన ఆట పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇఐడి జోనల్ సేల్స్ మేనేజర్ ఏ.ఎల్. కుమార్, సేల్స్ ఆఫీసర్ ఆర్.శ్రీకాంత్, ఎంప్లాయిూస్, టీమ్ మెంబర్స్ అందరూ వ్యాపారస్తులకు హదయపూర్వకమైన భోగి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరి జీవితాల్లో సంక్రాంతి వెలుగులు తీసుకురావాలి : మల్లాది

ప్రజాశక్తి-విజయవాడ

తెలుగు వారి అతి పెద్ద పండుగ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. మూడురోజులపాటు జరిగే సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గంలో శనివారం తెల్లవారుజాము నుంచి ప్రజలు భోగి మంటలను వేశారు. 23వ డివిజన్ బీసెంట్ రోడ్డులో భోగి వేడుకలను వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, డివిజన్ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీలతో కలిసి మల్లాది విష్ణు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వెన్నం రత్నారావు, చినబాబు, చల్లా సుధాకర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

బోడేపూడి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కాచవరం గ్రామంలో బోడేపూడి అప్పారావు కాశీరత్నం బ్రదర్స్ బోడేపూడి వెంకటేశ్వరరావు సత్యవరప్రసాద్ సామ్రాజ్యం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబ రాలు ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా సత్యనారాయణపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిసున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా పలు కార్యక్రమాలు ప్రతి సంవత్సరం లాగానే ఊరంతా ఒకచోటికి తెచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలోని ఆడపడుచులను వారి వారి అత్తవారిళ్ళ నుండి ప్రత్యేకంగా వారిని పండుగకు గ్రామానికి పిలిపించి వారికి ఆడపడుచుల రంగవల్లులు ఏర్పాటు చేసి వారందరికి 200 ప్రత్యేక బహుమతులు అందజేసి గ్రామం మొత్తం సంక్రాంతి వాతావరణం తీసుకువచ్చారు.

భోగి మంటల్లో జిఒ నెంబర్ 1 ప్రతుల దహనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతుందని, ప్రజాస్వామ్య దేశంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని ఐద్వా నాయకురాలు సోమోజు నాగమణి అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శనివారం భోగి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి పతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు బహిరంగ సభలు, రాస్తారోకోలు ఎటువంటి చిన్న కార్యక్రమం చేసినప్పటికీ అక్కడ పోలీసులు ప్రత్యక్షమై జీవో నెంబర్ ఒకటి అమల్లో ఉందని చెబుతూ వారిని అరెస్ట్ చేయటం దారుణం అన్నారు. ఈ జీవోను ఇటీవల కాలంలో రాష్ట్ర హైకోర్టు ఈనెల 23 వరకు స్టే విధించిందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నదని తక్షణమే జీవో నెంబర్ ఒకటిని పూర్తిగా రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కాకనబోయిన లింగరావు, కోట కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసరావు, జే మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** భోగి పండుగ సందర్భంగా ఆటోనగర్‌లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. ఈసందర్భంగా వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన దొంగదారి జివో నెంబర్1 కాపీలను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన సుమారు 200 జివోలు వరకు కోర్టులు కొట్టేశాయని అన్నారు. జివో కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేయడం జరిగిందన్నారు. శాసన మండలి సభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ అనాధి కాలం నుండి భోగి పండుగనాడు పనికరాని వస్తువులు, ఉపయోగం లేని వాటిని భోగి మంటల్లో చేయడం సంప్రదాయమన్నారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణంలో జీవో నెంబర్ 1 ప్రతులను భోగి మంటలలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్య పేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ కాల్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలన సాగుతుం దన్నారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నెం: 1 ను రాష్ట్రమంతటా భోగిమంటల్లో తగలబెట్టా రన్నారు. శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు, గింజుపల్లి రమేష్, కానూరి కిశోర్, కర్రి చిన్న, కల్యాణం మురళి వార్డు కౌన్సిలర్ లు కన్నేబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, సంగెపు బుజ్జబాబు,సామినేని మనోహర్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

విజయవాడలో టిడిపి ఆధ్వర్యంలో

నియంతృత్వ విధానాలను మానుకోవాలి

జిల్లావ్యాప్తంగా భోగిమంటల్లో జీవో 1 ప్రతులు దహనం

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 1ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారంనాడు నిరసన కార్యక్రమాలు జరిగాయి. కృష్ణాజిల్లా బంటుమిల్లిలో అఖిలపక్ష ఆధ్వర్యంలో జీవో 1న కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. సిపిఎం, టిడిపి ఆధ్వర్యంలో చల్లపల్లిలోని పొట్టి శ్రీరాములు వీధిలో జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి తగుల పెట్టారు. మోపిదేవిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. పెంచిన 30 శాతం రోడ్డు టాక్స్‌ను రద్దు చేయాలని, జీవో 21ని

బంటుమిల్లిలో

చల్లపల్లిలో

మోపిదేవిలో

మచిలీపట్నంలో

ఉపసంహరించు కోవాలని డిమాండ్‌చేశారు. మండల ఆటో యూనియన్ అధ్యక్షులు మెరకనపల్లి శ్రీనివాసరావు, సుబ్బారావు, రమణ, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం, గుడివాడలో టిడిపి ఆధ్వర్యంలో జీవో 1 కాపీలను దగ్ధంచేశారు.

బంటుమిల్లి : అఖిలపక్ష ఆధ్వర్యంలో జీవో 1న కాపీలను భోగిమంటల్లో వేసి శనివారం నిరసన తెలిపారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బొల్లా వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కృష్ణ, మాజీ ఎంపీటీసీ జొన్నలగట్ట కొండ, వంగల రాజు, పెందురు కొండ, ఎండి అక్బర్, నాగిశెట్టి చంద్రశేఖర్, చొప్ప బాజీ తదితరులు పాల్గొన్నారు. బొల్లా వెంకన్న మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో నిరంకుత్వ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల్లో వచ్చే వ్యతిరేకతను తట్టుకోలేక ఈ జీవోని తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. సిపిఎం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి మచ్చ తెచ్చే విధంగా జీవో 1 ఉందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని తక్షణమే జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో బ్రిటీష్ పరిపాలనలో స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ప్రజలు పాల్గొకుండా ఉండటం కోసం ఈ జీవోని ఆనాటి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇప్పుడు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా నేటికీ అలాంటి చట్టాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నియంతృత్వ జీవోను ఉపసంహరించుకోకపోతే ఐక్యంగా ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

చల్లపల్లి : ప్రజా స్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, ప్రతిపక్షాలను అణిచివేతకు గురి చేస్తూ తెచ్చిన జీవో 1ని నిరసిస్తూ సిపిఎం, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలో జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి తగుల పెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నిడమానూరు దిలీప్, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు మోర్ల శివ. మచిలీపట్నం మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు పైడిపాముల కృష్ణకుమారి, మైనార్టీ నాయకులు నభి ఘోరి తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి : రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లారీ, టాక్సీ, టాటా మ్యాజిక్, ఆటో వంటి మోటార్ వాహనాలపై భారీగా పెంచిన రోడ్ టాక్స్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మోపిదేవిలో మోటారు కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు ఆందోళన నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ మాట్లాడారు. పెంచిన 30 శాతం రోడ్డు టాక్స్‌ను రద్దు చేయాలని, జీవో 21ని ఉపసంహరించు కోవాలని డిమాండ్‌చేశారు. మండల ఆటో యూనియన్ అధ్యక్షులు మెరకనపల్లి శ్రీనివాసరావు, సుబ్బారావు, రమణ, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజా స్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, ప్రతిపక్షాలు అణిచివేతకు గురి చేస్తు తెచ్చిన జి. ఓ నెంబర్ 1 ని నిరసిస్తూ మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర,మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు జీవో ప్రతులను శనివారం భోగి మంటల్లో వేసి తగులపెట్టారు. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చీకటి జీవోలతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందన్నారు. లోటు బడ్జెట్లో సైతం సంక్రాంతి కానుకకు రూ.1600 కోట్లను ఖర్చు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని గుర్తు చేశారు.

గుడివాడ : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద సంక్రాంతి సంబరాలను రావి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుమాట్లాడారు. అధికార ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 1, మూడు రాజధానుల చీకటి జీవోలను వ్యతిరేకిస్తూ సైకో పాలన పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదంతో భోగిమంటల్లో జీవోలని తగులబెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, సునీత, సర్కార్, వసంతవాడ దుర్గారావు, ముల్లపూడి రమేష్‌చౌదరి, మజ్జాడ నాగరాజు, షరీఫ్, నెరసు కాశి, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మొదటి రోజు శనివారం తెల్లవారుజామున అవనిగడ్డలో భోగి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని మోదుమూడి వంతెన వద్ద బందలాయి చెరువు గ్రామంలో యువకులు సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి సందడి చేశారు. చిన్నారులకు భోగి పళ్ళు పోసి పండుగ నిర్వహించుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ జీరో వన్ కాపీలను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొత్త ఏడాదిలోనైనా ప్రభుత్వానికి బుద్ధి రావాలని ప్రతిపక్షాలను అణిచివేసే జీవోలను ఉపసంహరించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడ : జీవో నం.1ను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జీవో కాపీని భోగిమంటల్లో వేసి తమ నిరసన తెలిపారు. శనివారం గుడివాడ పట్టణంలోని బేతవోలు

గుడివాడలో

కామాక్షి గుడి దగ్గర జీవో నం.1 కాపీలను దగ్ధంచేశారు. రైతు సంఘం నాయకులు సిహెచ్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిఐటియు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డిలు మాట్లాడారు. నిరంకుశ జీవోను తక్షణం ఉప సంహరించుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, బెజవాడ నాగేశ్వరమ్మ, వీరంకి వెంకటరమణ, పితాని రాజు, కుమ్మరకుంట నాగరాజు, కనేలి లక్ష్మీనారాయణ, గొలుసు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో

గుడివాడలో

గోదా కళ్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

డోకిపర్రు మహాక్షేత్రంలో వైభవంగా గోదా కళ్యాణం

ఆలయ నూతన కేలండర్‌ను ఆవిష్కరించిన కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డోకిపర్రు మహక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం రాత్రి గోదాదేవి కళ్యాణం జరిగింది.

పూజల్లో పాల్గొన్న పి.వి.కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు

కన్నుల పండువగా జరిగిన ఈ కల్యాణానికి పెద్ద సంఖ్యలో యాత్రికులు హాజరయ్యారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవి కళ్యాణాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు పర్యవేక్షించి నిర్వహించారు. కళ్యాణంలో వారి కుటుంబసభ్యులతో పాటు గ్రామ పెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు గోదా కళ్యాణం విశిష్టతను వివరించారు. గోదాదేవి అంటే భూమి నుంచి పుట్టిందని , ఆ తల్లి శ్రీ వెంకటేశ్వరుని పరిణయం చేసుకున్న రోజును పురస్కరించుకుని ధనుర్మాసంలో కల్యాణం చేస్తారని తెలిపారు. గోదాదేవి కల్యాణానికి ప్రత్యేకంగా మండపాన్ని ఆలయ ధర్మకర్తలు ఏర్పాటు చేశారు. ఆ మండపాన్ని పూలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్తు దీపాలు, పుష్పాలతో గోదాదేవి కల్యాణం, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అలంకరించారు. కళ్యాణానికి ముందు దేవాలయంలో అభిషేకం, ఎదుర్కొళ్లు నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు యాత్రికులను ఆకట్టుకున్నాయి.

ఆరు నూతన సేవలు ఆరంభం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆరు సేవలను ప్రారంభించారు. సరస్వతి, పుత్రకామేష్టి యాగం, నవగ్రహ హోమం, లక్ష్మి యాగం,శ్రీ వెంకటేశ్వర వ్రతం , మహాసుదర్శన యాగం ఎంపిక చేసిన తేదీల్లో నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం ముద్రించిన క్యాలెండర్, డైరీని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి, పి.వి. సుబ్బారెడ్డి, సుమలత దంపతులతో పాటు కుటుంబసభ్యులు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఆవిష్కరించారు. మహాక్షేత్రం లోగోను ఆవిష్కరించారు. అంతకు ముందు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కల్యాణం, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులతో పాటు పీ పీ రెడ్డి, రమ., పి. వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పీ వీ సుబ్బారెడ్డి, సుమలత, ,నాగిరెడ్డి ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వరద కరకట్టకు మరమ్మతులు

రూ. 61 కోట్లతో ప్రతిపాదనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసమైన కృష్ణానది వరద కట్టల మరమ్మతులకు అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. యనమలకుదురు 00.1 నుంచి మాలకాయలంక వరకు 89.4 కిలోమీటర్ల మేర కరకట్ట మరమ్మతులకు రూ.20 కోట్లు నిధులకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అలాగే వార్పుకు ఇరువైపులా కోడూరు, నాగాయలంక ప్రాంతాల్లో సముద్ర సంగమం వరకు ఉన్న వరద కట్టలకు మరో రూ.41 కోట్లు అవసరమవుతాయని గుర్తించింది. మొత్తంగా రూ.61 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 2023-24 బట్జెట్లో వరద కట్టల పటిష్టతకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని అధికార యంత్రాంగం చెబుతోంది.

15 ఏళ్ల క్రితం ప్రకాశం బ్యారేజికి దిగువకు కృష్ణానదిలో 11 టిఎంసిలు వరకు వరద నీరు ప్రవహించింది. వరద కట్టలు బలహీనంగా ఉండటంతో పరీవాహక ప్రాంతంలోని గ్రామాలను వరద ముంచెత్తకుండా పరిరక్షించడానికి అధికార యంత్రాంగం, సమీప గ్రామాల ప్రజలు తీవ్రంగా శ్రమించారు. కృష్ణానది పొడుగునా కరకట్టను పరిరక్షించేందుకు ఇసుక మూటలు వేశారు. ఆసమయంలోనే పూర్వపు గుంటూరు జిల్లాలోని ఓలేరు ప్రాంతంలో కృష్ణానది కుడి కరకట్టకు గండిపడటంతో సమీప గ్రామాలతోపాటు రేపల్లె పట్టణాన్ని సైతం వరద ముంచెత్తింది. ఈ క్రమంలోనే పరీవాహక ప్రాంతాల్లోని కరకట్టలను పటిష్టపరిచారు. కృష్ణాజిల్లా పెనమలూరు

మండలం యనమలకుదురు నుంచి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లోని నదీపాయల కరకట్టలను ప్రభుత్వం ఆధునీకరించింది. సంరక్షణ చర్యల్లో భాగంగా కుంగిపోకుండా ఉండేందుకు భారీ వాహనాలు వెళ్లకుండా వరద కరకట్ట రోడ్డుపై ఐరన్ గడ్డర్లను అమర్చారు. కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు మాత్రమే అనుమతించారు. అమరావతి రాజధానిగా మారిన తర్వాత ఐరన్ గడ్డర్లను తొలగించారు. భారీ వాహనాలను అనుమతించారు. విజయవాడ నుంచి అవనిగడ్డ వార్పు వరకు 40 నుంచి 50 టన్నుల బరువుండే లారీలు కరకట్టపై ఇసుక రవాణా చేస్తున్నాయి. దీంతో చాలా ప్రాంతాల్లో కరకట్ట కుంగిపోయింది. కొన్ని చోట్ల కరకట్టపై రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. మళ్లీ వరద కట్టల భద్రత ప్రశ్నార్థంగా మారింది. ఈ నేపథ్యంలోనే అధికార యంత్రాంగం తిరిగి ఈ కరకట్టల మరమ్మతులకు ప్రతిపాదనలను సిద్ధం చేసింది.

తంబి ఆలయం కిటకిట

ప్రజాశక్తి - గన్నవరం : పెద అవుటపల్లి జోసఫ్ తంబి ఆలయం యాత్రికులతో కిటకిటలాడింది. శనివారం తంబి సమాధి వద్ద నందికొట్కూరు ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిడదవోలు ప్రోవిన్షియల్‌కు చెందిన రెవ.ఫాదర్ బత్తుల జయరాజు సమిష్టి దివ్యబలి పూజను జరిపారు. బ్రదర్ జోసఫ్ తంబి పవిత్రమైన జీవితాన్ని జీవించారని కొనియాడారు. ఆ మహనీయుడిని స్మరించుకుంటూ మూడు రోజుల తిరునాళ్లనపు కతోలిక శ్రీసభ జరుపుకుంటుందని వెల్లడించారు. మిర్యాలగూడకు చెందిన సెయింట్ మేరీస్ చర్చి బృందం గేయాలు ఆలపించింది. పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ సుధాకర్ లారెన్స్, ఫాదర్ కరుణాకర్ కాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఫ్‌సిఐ 59వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) స్థాపించి 59 ఏళ్లు అవుతున్న సందర్భంగా శనివారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. విజయవాడలోని ఎఫ్‌సిఎల్ ప్రాంతీయ కార్యాలయంతోపాటు రాష్ట్రంలోని అన్ని విభాగాలు, పని ప్రదేశాల్లో ప్లానేషన్ డ్రైవ్, రంగోలి పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విజయవాడ కృష్ణాకెనాల్ డిపోలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఎపి రీజియన్ జనరల్ మేనేజర్ చంద్ర శేఖర్ జోషి, డిజిఎం (జనరల్) ఆశిష్ తక్, ఎజిఎం రాఘవేంద్ర సింగ్ పాల్గొన్నారు. డివిజనల్ మేనేజర్ దుష్యంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో జరిగిన రంగోలీ పోటీల్లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

పండుగనాడు విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. సత్యనారాయణ ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మరో ఘటనలో మోటార్ సైకిల్‌తో సహా చెరువులో పడి ఇద్దరు యువకులు మరణించారు. ఈ ఘటన మొవ్వ మండలం కోళ్లపాలెంలో జరిగింది. శనివారం ఉదయం మతదేహాలు పైకి తేలడంతో స్థానికులు గుర్తించారు. ఈనెల 12న ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామానికి చెందిన కొమ్ము కార్తీక్, పెడన మండలం మేరకే పాలానికి చెందిన ఎర్రగడ్డ జాన్ మోటార్ సైకిల్‌పై కాజా శివారు మందపాలెంలోని బంధువుల ఇంటికి వస్తుండగా, ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. మతుల బంధువుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసి కూచిపూడి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.. పంచ నామా అనంతరం మతదేహాలను పోస్ట్‌మార్టం కోసం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

చెరువులో మృతదేహాలు

అంతిమయాత్రలో పేర్ని నాని, కైలే అనిల్

పందెం కోళ్లు

జగ్గయ్యపేటలో

మొదటి పేజీ తరువాయి

టీ, కూల్ డ్రింక్స్ వంటి సకల సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఇందుకోసం ఒక్కొక్కరి వద్ద నుండి రూ.40 వేల నుండి రూ.60వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. పందేలకు వచ్చే వారిని విఐపి ఎ, బి, సి గ్రేడ్లుగా విభజిస్తున్నట్లు తెలిసింది. ఏ గ్రేడ్ విఐపిలకు రూ.60 వేలు, బి గ్రేడ్ విఐపిలకు రూ.40 వేలు, సి గ్రేడ్ విఐపిలకు రూ.25 వేల చొప్పున ఎంట్రీ ఫీజు నిర్ణయించినట్లు తెలిసింది.

కంచికచర్ల మండలం పరిటాల, కీసర, గండేపల్లి గ్రామాల వరిధిలో అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కోడికి కత్తి కట్టి పందేలు నిర్వహించారు. గండేపల్లి మామిడి తోటల్లో నిర్వహించిన బరుల వద్ద పేకాట, లక్కీ డ్రా పేరుతో లాటరీ, లోనా బైటా లాంటి జూదం శనివారం ఒక్క రోజే 50 లక్షల మేర చేతులు మారినట్లు సమాచారం. రాత్రి సమయంలో జనరేటర్లు, బ్లడ్ లైట్ల మధ్య బరులు నిర్వహించారు. పందెం రాయుళ్ల మధ్య, పేకాట, ఇతర జూద క్రీడల పందిళ్ల వద్ద పందెం కాసేసమయంలో ఘర్షణలు తలెత్తాయి. ఇ ఇవన్నీ నియోజకవర్గం అధినాయకుడి బినామీ వ్యక్తి కనుసన్నల్లో జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఇబ్రహీంపట్నం, జి. కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లో కోడిపందాలు నిర్వహించారు. కోసాట, గుండాట, పులి ఏనుగు, నలుపు తెలుపు, చిత్తాట, యథేచ్ఛగా సాగాయి. కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు భారీగా ముళ్లకంచెను ఏర్పాటు చేసి భారీగా పందేలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో నిర్వహించేందుకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వీటిని తిలకించేందుకు వస్తున్నారు. మైలవరం, రెడ్డిగూడెం మండలాలలో రెండు కోట్ల రూపాయలకుపైగానే చేతులు మారినట్లు సమాచారం. మరికొందరు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మూడు రోజులపాటు జరిగే కోడిపందేల్లో ఎవరి కోళ్లు ఎక్కువగా కొడతాయో వారికి బహుమతిగా ఇచ్చేందుకు పందాల వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను అలంకరణగా ఉంచారు. వత్సవాయి మండలం మంగళ్ళు, వత్సవాయి, వేములనర్వ తదితర గ్రామాల్లో కోడి పందాలు జోరుగా సాగుతున్నాయి. మామిడి తోటలో బరులు పెట్టి కోడి పందాలు నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని శాంతినగర్, సత్యనారాయణపురం, మండలంలోని షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, బూదవాడ, తిరుమలగిరి గ్రామాల్లో ఆంధ్రతోపాటు తెలంగాణ రాష్ట్రం నుండి సైతం పందెం రాయుళ్లు విచ్చేసి పందేలు వేశారు. కోడిపందేల వద్ద తిరునాళ్ల వాతావరణం నెలకొంది. కార్లు, బైకులు, ఆటోలతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. తిరువూరు మండలం మల్లేల, కాకర్ల, తిరువూరు మామిడి తోటల్లో పెద్ద ఎత్తున కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. పేకాటకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు సినిమా సెట్టింగ్‌లను తలదన్నేలా ఉన్నాయి. మల్లేలలో రమ్మీ, నేషనల్ పేకాట శిబిరాలు ఏర్పాటు చేశారు. పందాల కంటే రమ్మీ, నేషనల్ (క్యాసినో) ఆటలకు తెలంగాణా నుండి జూద గాళ్లు తరలివచ్చారు. వీరు మూడు రోజులపాటు ఉండేందుకు సకల సౌకర్యాలతో చక్కటి గుడారాలు ఏర్పాటు చేశారు.

కంచికచర్ల మండలంలో

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE, GUNTUR
A.S.No. 165/2015

Between
Mokkapati Lakshminarayana
- Appellant / Defendant
and
1. Mokkapati Jhansi Lakshmi (P-1)
2. Mokkapati Venkata Rattaiah (P-2)
3. Smt. Borra Nagalinga Siv Rani (P-3)
4. Smt. Mandava Sambrajyam (D-2)
- Respondents

To
Smt. Mandava Sambrajyam,
W/o. Nageswara Rao,
R/o. Luna Centre, Ajit Singh Nagar,
Vijayawada City & JCJC.

పై నంబరు A.S. లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ మీకు అందనందున, శ్రీకోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా సమన్లు జారీ చేయవలసినదిగా ఆదేశించి వున్నారు. కనుక పై నంబరు A.S. లో మీకు ఆక్షేపణలున్న యడల మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారాగానీ, ది. 18-01-2023న పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు A.S. ను విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 18-01-2023
ఇట్లు
కొండా శివారెడ్డి, అడ్వకేట్,
కొత్తపేట, మంగళగిరి-522 503.
✆ 9247281819

Global Agrigenetics

NOTICE

In order to make the indian farmers internationally competitive, Global Agrigenetics india Private Limited, brings to you the following 100% Water Soluble Mixture Fertilizers as per order dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers welfare, Govt of india, New Delhi.

S.No.	Name of the Fertilizer	Total N(%)	Total P(%)	Total K(%)
1	18:46:00	18	46	00
2	00:52:34	00	52	34
3	12:61:00	12	61	00

Salient Features
1. 100% Water Soluble
2. Improves the quality and yield of the produce
3. Suitable to use through drip irrigation and foliar application

Packing: Available 100ml to 5lts.
Supply and sales of above grades will be done after 15 days

GLOBAL AGRIGENETICS INDIA PRIVATE LIMITED
(A Subsidiary of Nuziveedu Seeds Limited Regd office: D.No. 5-97-5, Subeej house, 6/12, Brodipet, GUNTUR-522 002, A.P India

కాయ్ రాజా కాయ్...

విజేతకు స్కూటీని పంపిణీచేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం డివిజన్ పరిధిలో కోడిపందేలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. కోడి పందేలతోపాటుగా పేకాట, కోతముక్క, గుండాట, కాయ్ రాజా కాయ్ వంటి జూదాలు సాగుతున్నాయి. ప్రజాప్రతినిధుల సిఫార్సులతో పోలీసులు యంత్రాంగం మౌనంగా ఉంటోంది. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో తెరవెనుక ఉండి నడిపిస్తున్నారు. బాపులపాడు సరిహద్దులో అంపాపురంలోనూ భారీగా ఏర్పాట్లు చేశారు. లక్షలాది రూపాయలతో పందేలకు బరులు ఏర్పాటుచేశారు. తెంపల్లి, ముస్తాబాద, గోపవరపు గూడెం, కొండపావులూరు, తేలప్రోలు, ఇందుపల్లి, ఆత్కూరు, వీరపనేనిగూడెం, చిన్న ఆవుటపల్లి ప్రాంతాల్లో ఎక్కువగా కోడిపందేలు శనివారం సాగాయి. బడా నాయకులు వీటికి హాజరై పందేలు రూ.లక్షల్లో కాస్తున్నారు. ముసుగు పందాలను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ కొనసాగుతున్నాయి. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో పెద్దమొత్తంలో పందేలు జరిగినట్లుగా సమాచారం. బరుల వద్ద భారీగా ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు. మామిడి తోటల్లో ప్రత్యేకంగా జనరేటర్లు ఏర్పాటు చేసుకున్నారు. కొన్నిచోట్ల వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లు తీసుకుంటున్నారు. ఒక్కో గ్రామంలో ఆటల స్థాయిని బట్టి రూ.50 వేలు నుంచి రూ.2.50 లక్షల వరకు పోలీసులకు మామూళ్లు అందినట్లుగా తెలుస్తోంది. ముస్తాబాదలో ఇద్దరు యువకుల మధ్య గొడవ జరగ్గా తెలుసుకుని పోలీసులు వచ్చారు. రాజకీయ పెద్దలు జోక్యం చేసుకొని సర్దుబాటు చేశారు. విజయవాడ, కంకిపాడు, హైదరాబాద్ నుంచి జాతీయ రహదారిపై వరుస కట్టిన కార్లు.. నేరుగా అంపాపురం చేరుకుంటున్నాయి. వీలైతే గుడివాడ లేదా... అంపాపురం వారికి అడ్డాగా మారాయి. కొత్తవి, లగ్జరీ కార్లు పందేలు నిర్వహించే ప్రాంతాల్లో సరికొత్తగా దర్శనమిస్తున్నాయి. ప్రైవేటు అతిథి గృహాలు రద్దీగా కనిపించాయి. ఈ ప్రాంతంలో బరులకు భారీగా వేలం పాటలు జరిగాయని అంటున్నారు. భారీ ఎత్తున మద్యం, ఇతర కౌంటర్లు ఏర్పాటు చేశారు. పేకాట, గుండాట వంటివి రూ. 2లక్షల నుంచి రూ. 2.50లక్షలకు బరులను పాడుకున్నారని తెలిసింది. గుడివాడ, గన్నవరం, పెనమలూరు నియోజకవర్గంలో భారీగా బరులు ఏర్పాట్లు చేశారు. స్థానిక నేతలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారని తెలిసింది. గన్నవరం మండలంలో పోటీపడి నేతలే ఏర్పాటు చేయడం గమనార్హం.

పత్తాలేని పోలీసులు

గ్రామాల్లో పెద్ద ఎత్తున పేకాట జూదం, కోడిపందాలు వేసిన పోలీసులు పత్తా లేకుండా పోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. పండుగకు రెండు రోజుల ముందు డిఐజి విజయపాల్ మీటింగ్ పెట్టి కోడి పందాలు వేసినా, పేకాట ఆడినా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే.

ముస్తాబాదలో స్కూటీ అందజేత : మేచినేని ముస్తాబాద గ్రామంలో నిర్వహించిన కోడిపందాల్లో వరుసగా మూడు పందాలు కొట్టిన గన్నవరం చిమట గంగాధర్ టీంకు లక్షన్నర రూపాయల విలువైన స్కూటీని బహుమతిగా అందించారు. వైసీపీ నాయకులు మేచినేని బాబు, జెడ్పీటీసీ ఎ.ఎలిజబెత్‌రాణి, ఎంపీటీసీ సభ్యులు ఈ బహుమతిని అందజేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యాపారులు ఈ స్కూటీని ఇచ్చారని నిర్వాహకులు శ్రీకాంత్ తెలిపారు. గంగాధర్ టీంకు చెందిన ఐదు కోడి పుంజులు సావరగూడెం గ్రామానికి చెందిన ఐదు పుంజులపై వరుసగా గెలుపొందాయి. పందాల్లో రూ.లక్షల్లో చేతులు మారినట్లుగా సమాచారం.

గన్నవరం మండలం ముస్తాబాదలో కోడిపందాలు

కోలాహలంగా సంక్రాంతి సంబరాలు

సినీ దర్శకుడు వి.వి.వినాయక్

గుడివాడ : తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని సినీ దర్శకుడు వి.వి.వినాయక్ అన్నారు. శనివారం స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ ప్రాంగణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి

గుడివాడలో పోటీలను తిలకిస్తున్న కొడాలి నాని, వినాయక్

శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనల్లో దర్శకుడు వినాయక్ పాల్గొన్నారు. కొడాలి నానితో కలిసి, ప్రదర్శన ఆసక్తిగా తిలకించి, ఒంగోలు జాతి పశుపోషకులను అభినందించారు. అనంతరం జూనియర్ విభాగంలో నిర్వహించిన ప్రదర్శనల్లో విజేతలకు దర్శకుడు వినాయక్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడివాడలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకే సంక్రాంతి వేడుకలన్నారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ కార్యాలయ అటెండర్ మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ గ్రామపంచాయతీలో కాంట్రాక్టు అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న మేడికొండ బాలస్వామి(67). శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన గతంలో అవనిగడ్డ పంచాయతీలో

పంచాయతీ కార్మికుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం తిరిగి అదే పంచాయతీలో కాంట్రాక్టు అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కూడా యధావిధిగా విధులు నిర్వహించి ఇంటికి వెళ్లిన ఆయన హఠాత్తుగా గుండె నొప్పితో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. బాలస్వామి మృతికి పంచాయతీ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి శైలజ కుమారి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, వైసిపి పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, రామచంద్రపురం ఈవో బండే శేషగిరిరావు కూడా నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

కొత్తపేట గ్రామాభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు ఆత్మీయ సమావేశం శనివారం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఉద్యోగాలు చేస్తూ వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారంతా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంత గ్రామానికి రావడంతో వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తమకు తోచిన విధంగా సహకరించి గ్రామ అభివద్ధికి తోడ్పడాల్సిందిగా ఉపాధ్యాయులు అన్నపురెడ్డి చెంచయ్య సూచించారు. ఈ గ్రామంలో 200 మంది వరకు వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉంటారని అంచనావేశామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అదేవిధంగా గ్రామంలో తోటి వారికి సహాయ సహకారాలు అందించాల్సిందిగా వారిని కోరారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు చెంచయ్య

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ

రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవని వైద్యాలయం కూచిపూడి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. జి.ఆమని ప్రథమ బహుమతిగా

బహుమతులు అందజేస్తున్న జగన్మోహనరావు

రూ.5116లు, ద్వితీయ బహుమతి రూప రూ.3116, తృతీయ బహుమతి భార్గవి రూ.2116, నాల్గో బహుమతి ఎం.లావణ్య రూ.1116లు సొంతం చేసుకున్నారు. హాస్పిటల్ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ డైరెక్టర్ ప్రదీప్, కుటుంబ సభ్యులు ముగ్గుల పోటీలో పాల్గొన్న 83 మందికి ఒక్కొక్కరికి రూ.1116లు అందించారు. డాక్టర్ వేములపల్లి జగన్మోహనరావు (యుఎస్ఎ), హాస్పటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ ఛైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సభ్యులు దోనేపూడి శివరామయ్య, మద్దాల కామేశ్వరరావు, పావులూరు వెంకటేశ్వరరావు, హాస్పటల్ సలహా మండలి సభ్యులు హాస్పటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు. ముతూట్ ఫిన్ కార్ప్ కూచిపూడి శాఖ ప్రతినిధులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు.

వైభవంగా కళ్యాణ వేడుకలు



కోడూరు : కోడూరు మండలం బడేవారిపాలెం గ్రామంలోని శ్రీ కళ్యాణ రామాలయంలో శనివారం శ్రీ గోదా - రంగనాథ స్వామివార్ల కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ గోదా రంగనాధస్వామివార్ల కళ్యాణం సందర్భంగా ఆలయనిర్వాహకులు బడే బాబురావు పర్యవేక్షణలో జరిగిన శ్రీ స్వామివార్ల కళ్యాణం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(పెన్) రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్ - విజయశ్రీ దంపతులతో పాటు గ్రామస్తులు సతీ సమేతంగా పీటలమీద కూర్చొని శ్రీ స్వామివార్ల కళ్యాణం కన్నులపండువగా జరిపించారు. ఇంకా ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామ పెద్దలతోపాటు శ్రీ స్వామివార్ల సేవలో పాల్గొన్న "పెన్" రాష్ట్ర సంఘ నాయకులు సింహాద్రి కష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరరావు, రవిచంద్ర, పేర్ల వేణు, సమర్ల మల్లికార్జునరావు, బడే పిచ్చియ్య దంపతులు,బడే రామారావు దంపతులు,మేదర్ల బలరామ్ దంపతులు, మేదర్ల శ్రీనివాస్,బడే సుబ్బారావు దంపతులు పోలసాని రాజబాబు దంపతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అర్చకులు బడే సుబ్బారావు, పవన్, ఆలయ పూజారి స్వామివార్ల కళ్యాణం జరిపించారు. శ్రీ స్వామివార్ల అన్నప్రసాదాలను నిర్వాహకులు భక్తులకు అందజేశారు.

వృద్ధులను ఆదరించాలి : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎంతటిస్థాయిలో ఉన్నా వృద్ధులను ఆదరించి గౌరవించాల్సిన

వృద్ధులకు పండ్లు, అరిసెలు పంపిణీచేస్తున్న కొల్లు రవీంద్ర

బాధ్యత నేటి యువతపై వుందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎం వి. బాబా ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులు, వికలాంగులకు అరిసెలు, పళ్ళు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వృద్ధులను, వికలాంగులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ఛైర్మన్ బాబా ప్రసాద్, నడకుదిటి అర్జున, పీవీ ఫణి కుమర్, అల్ల మాధవ, కొక్కిలిగడ్డ రమేష్, ఉకంటి రాంబాబు, గోకుల్ శివ, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీచేసిన ఆర్‌కె

గుడివాడ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఎన్‌టిఆర్ స్టేడియంలో పనిచేసే కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణీచేశారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ నిరంతరం సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామన్నారు. జనసేన నాయకులు షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, చరణ్, మహమ్మద్ హుస్సేన్, సురేష్, పందిళ్ళ శీను, నాగసాయి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీచేస్తున్న ఆర్‌కె

కిడ్స్ ఓపెన్ నేషనల్ ఆర్చరీ టోర్నీలో ఆంధ్రప్రదేశ్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని వెలగపూడి రామకృష్ణ సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న చెరుకూరి ఓల్గా మెమోరియల్ మినీ, కిడ్స్ ఆర్చరీ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు కాంస్య పతకం లభించింది. ఇండియన్ రౌండ్ విభాగం ర్యాంకింగ్స్‌లో రాజస్తాన్ జట్టు బంగారు పతకం, మణిపూర్ పతకం వెండి పతకం సాధించగా ఆంధ్రప్రదేశ్ జట్టు మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. బాలికల విభాగంలో రాజస్తాన్, జార్ఖండ్ , మహారాష్ట్ర జట్లు వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించాయి. పోటీలు ఈనెల 16వ తేదీ వరకు జరుగుతాయని పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. పోటీలకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుండి సుమారు 250 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఇండియన్ రౌండ్, రికర్వు, కాంపౌండ్ విభాగంలో పోటీలు జరుగుతాయని తెలిపారు.

రేపు 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-విజయవాడ : సంక్రాంతి సెలవుల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 16వ తేదీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ తో పాటు జిల్లాలోని డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం ఉండదని అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఢిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

శాంసంగ్ రిఫ్రిజిరేటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలక్ట్రానిక్స్ బ్రాండ్‌లో అగ్రగామిగా ఉన్న శాంసంగ్ అత్యున్నత ప్రీమియం రిఫ్రిజిరేటర్‌ను విడుదల చేసినట్లు శాంసంగ్ రీజనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనూతన శ్రేణి రిఫ్రిజిరేటర్లను 100 శాతం స్వదేశంలోనే తయారుచేసినట్లు తెలిపారు. రానున్న వేసవి సందర్భంగా నూతన ఉత్పత్తులను తీసుకురావడంలో శాంసంగ్ ముందుంటుందని అందులో భాగంగానే కొత్త వాటిని తీసుకువస్తున్నామని తెలిపారు. వినియోగదారులకు సంబంధించి వారి కోరిక మేరకు ఎప్పటికపుడు సరికొత్తగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాల 2002 బి2005 డిగ్రీ బి.ఎ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్ధులు ఒకరినొకరు ఆత్మీయంగా కలుసుకుని బాల్యంలో మధురానుభూతులను ఒకరినొకరు ఆత్మీయంగా పంచుకుని ఆలింగనం చేసుకుని నెమర వేసుకున్నారు. అతిథులుగా పాల్గొన్న అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఆనాటి పూర్వ అధ్యాపకులను పూర్వ విద్యార్ధులు ఘనంగా సన్మానించి సత్కరించారు. కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేయటంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు.

భవానీ ద్వీపంలో సంక్రాంతి శోభ

ప్రజాశక్తి - వన్‌టౌన్

కృష్ణానదిలోని భవానీద్వీపంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటున్నాయి. శనివారం భోగి పండుగ పర్వదినం పురస్కరించుకుని సంక్రాంతి శోభ ఉట్టిపడేలా భోగిమంటలు, ముగ్గులు, గొబ్బిమ్మలు, హరిదాసుల సందడితో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం భవానీ ద్వీపంనకు ప్రముఖ సినీనటి ఆమని పాల్గొని సందడి చేశారు. ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు ఈనెల 16వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా భవానీద్వీపంలో తాటాకు ఇళ్లను ఏర్పాటుచేయడంతో పాటుగా హరిదాసులు, పిట్టలదొరలు, గంగిరెద్దులవారు, సన్నాయి మేళం తదితరాలతో ద్వీపం అంతా కోలాహలంగా మారింది. అలాగే అనేక రకాల ఆటలతో పిల్లలు కేరింతలు కొడుతూ కన్పించారు. కుటుంబ సభ్యులతో కలిసివచ్చిన వారు ద్వీపం అంతా కలియతిరుగుతూ సందడిచేశారు. శనివారం ఉదయం నుంచే వేలాదిమంది సందర్శకులు భవానీ ద్వీపంనకు తరలిరావడంతో బోటింగ్ పాయింట్ వద్ద క్యూలైన్లు ఏర్పాటుచేసి వరుసక్రమంలో పంపించారు. భవానీద్వీపం మేనేజర్ సుధీర్ పర్యవేక్షణలో ద్వీపంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏపీ టూరిజం సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

పీఎస్‌సీఎంఆర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

నగరంలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన వివిధ రకాల పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రంగవల్లుల పోటీలతో హడావుడి చేశారు. అదేవిధంగా భోగి మంటలు వేసి పూజలు నిర్వహించారు. రంగవల్లులు, భోగి మంటల వద్ద విద్యార్థినులు నత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి రెండు రోజులుగా నిర్వహించిన పోటీల విజేతలకు శనివారం బహుమతులను అందించారు. కళాశాల కార్యదర్శి పీ లక్ష్మణస్వామి, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణలు బహుమతులను అందించారు.

పర్యాటకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీ నటి ఆమని

పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలో...

చిల్డ్రన్స్ హెూమ్‌కు గ్రైండర్ అందిస్తున్న దృశ్యం

అన్నదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని గుడ్ సమరిటన్ సేవా ట్రస్ట్ సౌజన్యంతో శశి జన్మదిన వేడుకలలో భాగంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు చిట్టేలు కోటేశ్వరరావు చిట్టేలు హరీష్ కె మహీంద్ర ఆధ్వ ర్యంలో ప్రేమ్‌నికేతన్ చిల్డ్రన్స్ హెూమ్‌లో నివసిస్తున్న మానసిక, శారీరక వికలాంగ బాలబాలికల మధ్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రేమ్‌నికేతన్ చిల్డ్రన్స్ హెూ మ్‌కు గ్రైండర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చవల శశికిరణ్ తేజేష్ రవి చిట్టేలు శ్రీనివాసరావు నాగమణి మౌనిక సుకుమార్ సుకుమార్ ట్రస్ట్ కార్యదర్శి వేల్పుల రాజేష్ పాల్గొన్నారు.

ఉచితంగా కుటుంబసభ్యుల కేలండర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని పైలెట్ సర్వీస్ స్టేషన్ నందు కుటుంబ సభ్యులతో కూడిన క్యాలెండర్ ఉచితంగా పొందే అవకాశం కల్పిస్తున్నామని నగర ప్రజలు వినియోగించుకోవాలని పైలెట్ సర్వీస్ స్టేషన్ మేనేజర్ కె.వెంకటప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు సేవలను అందించడంలో ముందుండే తమ సంస్థ 15వ తేదీ ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎం.జి.రోడ్డులోని పైలెట్ సర్వీస్ స్టేషన్ నందు కుటుంబ సభ్యులు ఫోటోలు దిగి క్యాలెండర్‌ను ఉచితంగా పొందవచ్చని తెలిపారు.

'జగనన్న తోడు'తో

చిరువ్యాపారుల్లో చిరు నవ్వేది !

బీసెంట్ రోడ్లో చిరు వ్యాపారుల నుండి వివరాలుతెలుసుకుంటున్న ఎపి పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు

చిరు వ్యాపారులకు చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జగనన్న తోడు' పథకం మాటలకు ఎక్కువ, ఆచరణకు తక్కువ అన్నట్లుగా అమలవుతోంది. ఈ పథకంపై ప్రచారార్భాటం చేస్తున్న ప్రభుత్వం వీధి వ్యాపారులకు క్షేత్రస్థాయిలో సరిగా అందడంలేదని గుర్తించలేకపోతోంది. మంజూరైన కొద్దిపాటి రుణాలు సైతం నిజమైన వీధి వ్యాపారులకు కాకుండా అధికారపార్టీ అనుచరులకు మాత్రమే లబ్ధి చేకూరుతోంది. చిరువ్యాపారుల్లో ఐదు శాతం మంది కూడా ఈ పథకం ద్వారా లబ్ధి కలగడంలేదు.

ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుండి 'జగనన్న తోడు' లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి వడ్డీ మొత్తాన్ని జమ చేశారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అదేరోజున ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోనూ 51,515 మందికి కోటీ 32 లక్షల 64 వేల 53 రూపాయలు జమ చేశారు. అయితే ఈ పథకం సరిగా అమలు కాకపోవడంతో చిరు వ్యాపారులకు ప్రయోజనం లేకుండా పోతోంది. విజయవాడ గవర్నరుపేట, బీసెంట్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో సుమారు 3 వేల మంది చిరు వ్యాపారులు ఉంటే వారిలో 25 మందికి మాత్రమే 'జగనన్న తోడు' రుణాలు అందుతున్నాయి. అంటే ఒక్క శాతం మందికి కూడా లబ్ధి చేకూరడంలేదని స్పష్టమవుతోంది. అసలు అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడంలేదు. చిరువ్యాపారుల్లో 90 శాతం మందికి అసలు ఈ పథకం ఉందన్న సంగతి కూడా తెలియడంలేదు. కానీ ప్రభుత్వం ఒకరికే మూడేళ్ల రుణం ఇచ్చి, దానినే ముగ్గురికి ఇచ్చినట్లు, రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మందికి లబ్ధి చేకూర్చినట్లు, ప్రతి ఆరు నెలలకొకసారి వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోంది. కానీ ఆచరణలో అంతా డొల్లతనంగా కనిపిస్తోంది. కొద్దిమందికే ఒక సంవత్సరం రుణం మంజూరైనా, తదుపరి సంవత్సరాల్లో విడుదల కాలేదు. మరికొంత మందికి వడ్డీతో సహా రుణాలు చెల్లించినా వడ్డీ మాఫీ కాలేదు. వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నా కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వడంలేదు. అసలే కరోనా పరిస్థితులు, రిటైల్ మార్కెట్లోకి కార్పొరేట్ కంపెనీల ప్రవేశం వంటి కారణాలతో చిరువ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. అయితే ప్రభుత్వం వీధి వ్యాపారుల నుండి ఆశీలు, జరిమానాల రూపంలో వందల కోట్లు వసూలు చేస్తోంది. వారి సంక్షేమానికి మాత్రం అరకొరగానే ఖర్చు చేస్తోంది. అంతేగాక కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా వందల ఎకరాలను కట్టబెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులను మాత్రం రోడ్లపై కూడా వ్యాపారం చేసుకోనివ్వకుండా వేధిస్తున్నాయి. ఉదాహరణకు విజయవాడ మహాత్మాగాంధీ రోడ్‌లో వ్యాపారులను వెళ్లగొట్టడమే నిదర్శనం. అంతేగాక నైట్‌ఫుడ్ కోర్టులు, రైతు బజార్లలో చిరు వ్యాపారుల నుండి అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేసినట్లు బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. వీధి వ్యాపారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ఆదేశించినా వారికి రక్షణ కరువైంది. చట్టబద్ధంగా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయాల్సిన వీధి విక్రేతల కమిటీల గురించి పట్టించుకోవడంలేదు. సర్వే ద్వారా వ్యాపారులను గుర్తించి అర్హుల జాబితాను సంబంధిత సచివాలయాల పరిధిలో ప్రదర్శించాల్సి ఉంది. కానీ అలా జరగడంలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నివాసాల ప్రాంతాల్లోనే చిరు వ్యాపారులనే గుర్తించి ఎంపిక చేయాలని బ్యాంకర్లు చెబుతున్నట్లుగా సచివాలయ సిబ్బందే స్పష్టం చేస్తున్నారు. ఇలా చేస్తే కొందరికే లబ్ధి కలుతుంది తప్ప అర్హులందరికీ పథకం వర్తించదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర రుణాల పరిస్థితీ అంతే. హాకర్లకు ముద్ర రుణాలు అరకొరగానే అందుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చిరు వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలనుకుంటే చిత్తశుద్ధితో వ్యవహరించాలి. సచివాలయాల పరిధిలో సర్వే చేసి చట్ట ప్రకారం గుర్తింపు కార్డులివ్వాలి. రుణాలు కాకుండా సబ్సిడీతో కూడిన సాయం అందించాలి. ఇప్పటికే చెల్లించిన వడ్డీ అందరికీ తిరిగి ఇవ్వాలి. ఆశీళ్ల వసూళ్లు, పోలీసుల జరిమానాలు నిలిపివేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వీధి విక్రేతల హక్కులను గుర్తించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

వీక్షణం

- డెస్క్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక,
పదవీ విరమణ, జయంతి, వర్ధంతి,
శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు
అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.